# చిన్న పరిశ్రమలు - పెద్ద కథలు

డాక్టర్ సోమరాజు సుశీల

## మట్టి గుర్రం

తెల్లవారితే దీపావళి. వెనకటి రోజుల్లో అంటే ఇంకా మా పిల్లలు స్కూళ్ళల్లో చదువుకునే రోజుల్లో ఎంత హడావిడి! పండగ పది రోజులుందనగానే అమ్మ, అత్తగారు కలిసి నన్ను నిలబడ నిచ్చే వాళ్లు కాదు. ఓసారి లాగే పండగ దగ్గిరకొచ్చిందని చెప్పి మా పెద్ద మనిషిని బతిమాలి బామాలి హాఫ్‌డే పర్మిషను పెట్టి ఇంటికొచ్చేసరికి రెండయింది. ఏమేం చెయ్యాలో పొద్దున్నే అనేసుకున్నాం కాబట్టి అప్పటికే పెద్ద వాళ్లిద్దరూ పిళ్లన్నీ జల్లెడ పట్టేసి, పెద్ద పొయ్యి క్రిందకి దించి గాస్ సిలిండరుకి తగిలించేసి ఒక నిద్రపోయి లేచి టీ కూడా తాగి రెడీగా వున్నారు. పండగ పేరు చెప్పి రెండు తీపి రెండు ఖారా చేసి డబ్బాలకెత్తేస్తే వాళ్ల డ్యూటీ అయిపోతుందనీ, ఎవరొచ్చి వెళ్ళినా తడువుకోక్కర లేదనీ వాళ్ల తాపత్రయం. మా అమ్మ కాజాలు చెయ్యడం లోనూ, అత్తగారు లడ్డు తయారీలోనూ దిట్టలు. ఇక నేను సరే చేగోడీల స్పెషలిస్ట్‌ని. అంతా సీరియస్‌గా ఎవరి పనిలో వాళ్లుండగా మా అత్తగారు నెమ్మదిగా అంటున్నారు. 'త్వరగా కానీయండొదిన గారూ! మళ్లీ అదొచ్చేస్తే గొడవయిపోతుందీ' అని.

నా చెవిన పడనే పడింది కానీ నా కర్థం కాలేదు. "నేనిక్కడుండగా ఎవరొచ్చి మిమ్మల్నేంది? మీరేం కాని పని చేస్తున్నారని!"

మా అమ్మ చెప్పింది: "నువ్వు నీ కూతురు వుండగా వేరే వాళ్లెందుకమ్మా రావడం మమ్మల్నేందుకు! అదొచ్చేలోపల అంతా పూర్తి చేసి డబ్బాలు పైన పెట్టి మేం బయట పడకపోతే మమ్మల్ని చంపేస్తుంది."


"మీ ఇద్దరి గారాబం వల్లే అదలా తయారవుతోంది. ఎంతాకలయితే మాత్రం కాస్సేపగలేదా ఏవిటి?" అని విసుక్కున్నాను. వాళ్లు ఒకళ్ల మొఖాలొకళ్లు చూసుకుని మళ్లీ పనిలో పడ్డారు.

తీరా కాసేపయేటప్పటికి "ఏవిటే వాసనలు? ఎవరు చెయ్యమన్నారివన్నీనూ" అని అర్చుకుంటూ మా అమ్మశక్తి ప్రత్యక్షమయినపుడు గానీ వీళ్ల ఖంగారుకి అసలు కారణం నా కర్థం కాలేదు. ఆవిడగారు పొద్దున్న బడికెళ్లేముందు చెప్పే వెళ్లిందిట. దసరాకి వీళ్లు చేసిన స్వీట్లూ అవీ తిని దానికి జీవితం అంటేనే విరక్తి వచ్చేసింది కాబట్టి ఈ పండక్కి పిండి డబ్బాలు కిందకి దింపి స్వీట్లు చేస్తే అవన్నీ పోనీకి పెట్టేస్తాననీ, వాళ్ల నాన్నతో కలిసి కార్లో పుల్లారెడ్డికో మధుబన్‌కో వెళ్లి మంచి మంచి స్వీట్లు తనకి నచ్చినవి కొంచెం కొంచెంగా కొనుక్కుంటాననీను. అయినా వాళ్లిద్దరూ నాకా విషయం తెలియనీకుండా మొత్తానికి పని మొదలెట్టించేసారు. ఆవిడగారు కోరుకున్నవన్నీ కొంటానని ప్రామిస్ చేసాక మేం చచ్చీ చెడి చేసినవి ఓ ప్లేట్లో సర్దుకుని వుయ్యాల మీదకి పోయింది వూగుతూ తినడానికి. ఎప్పుడూ మగపిల్లలతో పేచీలుండేవి కాదుగానీ దీనితో మాత్రం ఏ విషయమైనా మా ముగ్గురికీ భయమే.

ప్రతి పండక్కీ పొద్దున్నే లేచి వాళ్ల బామ్మ దగ్గిర కూచుని రకరకాల కలలు చెప్పేది. రాత్రి వినాయకుడు కనపడి వులిహోర అందరిళ్లల్లో తిని తిని విసుగొస్తోంది, జీడిపప్పులేసి వులావు నైవేద్యం పెట్టమన్నాడనీ, అమ్మవారికి అన్న ప్వరవాన్నం తినాలని లేదుట కసాటా ఐస్‌క్రీం పెట్టమందనీ, ఇలా ప్రతి పండగకీ ఆయా దేవుళ్లు దీని కల్లో కొచ్చి కోరేవారు. నాపేరు చెప్పి వాళ్ల బామ్మదగ్గిరా, వాళ్ల నాన్న పేరు చెప్పి నా దగ్గిరా ఎలాగో అలా మొత్తానికి తనమాటే నెగ్గించుకునేది. దాని గారాబాలన్నీ చూసి నలుగురాడ పిల్లల్ని అలాగ్గా పెంచి ప్రయోజకుల్ని చేసి సగర్వంగా తిరిగే మా అమ్మకి తగని కోపం వచ్చేది. "ఇది ఎవడ్ని, కట్టుకుంటుందో గానీ ఓ ఆటాడించేస్తుంది. చూస్తూ వుండు!" అని నన్ను హెచ్చరించేది. మళ్లీ మళ్లీ దీపావళులొస్తూనే వున్నాయి. కానీ ఇపుడా పండగ తలంట్లు లేవు. పిండి వంటలూ లేవు. పండగొస్తోందో అని తెగ హడావిడి చేసే పెద్దవాళ్లు పైకన్నా పోయారు. పక్కకన్నా సర్దుకున్నారు. మన పిండి వంటలు పిల్లలు అంత మెచ్చరని గ్రహించి వప్పుకునేసరికి వాళ్లు పెద్దవాళ్లయి ఎవరిళ్లకి వాళ్లెళ్లిపోయారు.

ఆ తర్వాత నాకూ పనుల మీద శ్రద్ధ పోయింది. పండగొస్తే దగ్గర్లో వున్న స్వగృహా కెళ్లడం తలో పావుకిలో తెచ్చుకోడం. తెచ్చుకున్నవి కాస్తా తినేయడం. ఎవరి గదుల్లో వాళ్లు దొర్లడమూ! కాకపోతే గుడ్డిలో మెల్ల లాగా పండగ సంబరాల భారమంతా అన్ని కంపెనీల వాళ్లూ నెత్తినేసుకుని కేబిలు ఛానెల్సు ద్వారా ఇది పండగ్రోయ్ అని మొత్తుకుంటుంటారు తెల్లారకట్లనించి అర్ధరాత్రి వరకు. తిని తిట్టిపోయే బంధువుల కన్నా నవ్వుతూ నవ్విస్తూ పలకరించిపోయే తారలే క్షేమకరం శుభకరం.

కాబట్టి ఏదైనా సంబరం చేసుకోడానికి మనుషులే స్వయంగా కలవక్కరలేదని తెలిసిపోయింది అందరికీ. ఇవుడే ఇలా వున్నాయి రోజులు! ఇంకా మాకు పూర్తి ముసలితనం వస్తే ఇంకా ఎలా వుంటాయో రోజులు! ఇలా తేలేని గతాన్ని తల్చుకుంటూ, వుందో లేదో తెలియని భవిష్యత్తుని భారంగా వూహించుకుంటూ నాలో నేనే చికాకు పడుతూ నిజంగా నరక చతుర్దశిని సెలబ్రేట్ చేసుకుంటుండగా ఫోన్ మోగింది. అదొక్కటే నేను ఎలాటి పరిస్థితులలో వున్నానో తెలియక అస్తమానం పలకరించే సాహసం చేస్తుంది.



"సుశీలగారున్నారా?"

"వుండబట్టేగా మాట్లాడుతున్నాను!"

"మీరేనా? నమస్కారం. నేను ఆనందిని మాట్లాడుతున్నాను. అంతా కులాసాగా వున్నారా?"

"నువ్వా! చెప్పవూ! అన్నయ్యొచ్చారా? ఎలా వున్నాయి సేల్సు?"

"అన్నయ్య మార్చిలో వస్తారుట. పండగ సీజనుగా! సేల్సు ఫరవాలేదు. ఒకపని పడి వుత్తరం రాస్తే అన్నయ్య మిమ్మల్ని కలిసి సాయం తీసుకోమన్నారు."


"ఎల్లుండిరా! ఏమిటి పని? బాంకుదయితే మాత్రం నా ప్రయత్నాల మీద పెద్ద ఆశలేం పెట్టుకోకు"

"నాకు మీతో వున్న పనే అది మరి! రమ్మంటే నేనూ బదరీ అన్నయ్య పదిగంటలకి తిన్నగా ఫాక్టరీ కొచ్చేస్తాం!"

"దీపావళి మురుకులో"

"అవొక్కటేనా? ఇంకా నాలుగయిదు రకాలు మార్కెటు చేస్తున్నాం. వచ్చేటప్పుడు తెస్తాం కానీ ఒక్క షరతు! మీరు డబ్బిస్తాననకూడదు!"

ఆ అమ్మాయి పేరు ఆనంది. మేం బెంగుళూరులో చిలోపాలోమని తిని తిరుగుతూ రిసెర్చి చేస్తున్నామనుకునే రోజుల్లో మాతోబాటే తిరిగే అనంతకృష్ణ అనే రిసెర్చి స్కాలర్ ఆఖరి చెల్లెలు. అతను మాకన్నా మహా అయితే నాలుగైదేళ్లు చిన్నయివుంటాడేమో. ఆ మాత్రానికే మేం చాలా సీనియర్లలా ఫీలయిపోయి అతన్ని చిన్న పిల్లాడిలా జమ కట్టేవాళ్లం. మా గ్రూపులో చిన్నవాడేమో కాని తన కుటుంబానికి మాత్రం అతనే పెద్దదిక్కు. అతనింకా చదువులో వుండగానే మరదలితో పెళ్లవడం తండ్రిగారు పోవడం లాటి వన్నీ అయి అతనే ఇంటికి పెద్ద వాడయ్యాడు. సంప్రదాయ శ్రీవైష్ణవ కుటుంబం, ఐదారుగురు చెల్లెళ్లు, తమ్ముళ్లు, పల్లెటూళ్లో వుండి దేవాలయం మీద ఆదాయంతో కాలం గడిపేవారు. ఇతను క్వార్టర్సులో భార్యా పిల్లలతో క్లుప్తంగా జీవిస్తూ అక్కడి కుటుంబ భారమంతా సణక్కుండా గొణక్కుండా వహిస్తూ నిజంగా సినిమాల్లో పెద్దన్నయ్య లాగానే వుండేవాడు. ఈ పిల్లలు వేసవి సెలవులకని వచ్చినపుడు చూస్తూ




వుండేదాన్ని. సంపద పంచుకునే కుటుంబ సభ్యులు తరచు తగుల్తునే వుంటారు గానీ, సమస్యలు పంచుకునే సభ్యులున్న కుటుంబా లంటే నాకు చాలా గౌరవం. ఎందుకంటే ఎక్కడో గానీ కనిపించరు.

కాల ప్రవాహంలో అందరూ వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి వుద్యోగాల్లోనూ, జీవితాల్లోనూ స్థిరపడిపోయారు. చివరమ్మాయి ఆనంది మాత్రం పెళ్లి చేసుకోదల్చుకోలేదని చెప్పి స్వతంత్రంగా చిన్న వ్యాపారం పెట్టుకుంది. రకరకాల మసాలా పొడర్లు, బియ్యం పిండి అప్పడాలు, మురుకులు, జంతికలు లాంటి కొన్ని స్నాక్సు ఇంట్లోనే ఓ ఇద్దరు పని వాళ్లని పెట్టుకుని చేయించి షాపు ద్వారా అమ్ముతూ వుంటుంది. ఎన్నోసార్లు అన్నా! ఎందుకంత చిన్న స్కేలులో చేస్తావు! కాస్త పెట్టుబడి పెట్టి ఇంకొంచెం ఎక్కువ లెవల్లో చేస్తే బాగా పేరొచ్చి నాలుగు రాళ్లు మిగల్తాయి కదా అని. కానీ వాళ్లకేమో అప్పంటే చాలా భయం. వున్నంతలోనే చేసుకుందాంలే పరిగెడుతూ పాలు తాగడం ఎందుకు అనే మనస్తత్వం వాళ్లది. అలాటమ్మాయి ఇపుడు బాంకు లోను తీసుకుందామనుకుంటోందంటే మంచి ప్రోగ్రెసున్నట్లేగా.

కానీ నా అనుమానాలు నాకున్నాయి. బాంకుల వాళ్లు ఎన్ని ట్రైనింగులు మాటి మాటికీ తీసుకున్నా అమ్మగల ప్రోడక్టుంది గదా అని లోను కోసం వచ్చేవాళ్లకీ, లోను దొరికితే ఏదైనా చెయ్యొచ్చునని బాంకు కొచ్చేవాళ్లకి తేడా కనిపెట్టలేరు. తప్పిదారి కనిపెట్టినా ఒప్పకోరు. ఒప్పకున్నా సమయానికి లోను మాత్రం ఇవ్వరు. కింద బ్రాంచివాళ్లు ఒప్పకుంటే హెడ్డాఫీసు ఒప్పకోదు. వాళ్లెవరి నయినా పైనించి కిందకి రికమెండ్ చేస్తే మమ్మల్ని కాదని పైవాళ్ల దగ్గిర కెడతావా ఆయ్ అని కింద బ్రాంచివాళ్లు మొదలంటా వెడగొట్టేస్తారు.

ఒకవేళ చిన్న, పెద్ద మానేజర్లందరూ సమాధానపడి ఇస్తామంటే వాళ్ల లీగల్ సెల్ ఒప్పకోదు. ఇవన్నీ అయేటప్పటికి ప్రోడక్టు కన్నా ఆ తిరిగేవాడికన్నా ఆయుష్షు చెల్లిపోతుంది.

సరిగ్గా పదింటి కల్లా వచ్చారు. ఆనంది, వాళ్ల ఆఖరి అన్నయ్య బదరి, మా యూనిట్‌కి నాలుగు పెద్ద పాకెట్లు పుచ్చుకుని.

"వుండు కొంచెం తిన్నాక మాట్లాడతా. లేకపోతే పనవలేదని తీసుకుపోతావేమో"అని నవ్వా. వాళ్లూ నవ్వుతూ కూచున్నారు.

'పండగ బాగా చేసారా? నేను మీకు చెప్తే కదా కొంచెం బాంకు లోను తీసుకుందామని"

"ఎంత చెప్పే"

"18–20 వేలుంటే సరిపోతుంది. రెండు పెద్ద గాస్ పొయ్యిలు, ఒక వెట్ గ్రైండరు, ఒక వొవెను లాటివి. కొటేషన్లు కూడా తెచ్చాను."

"ఇంతేనా! ఈ మాత్రానికి పెద్ద ప్రోబ్లెముండదులే. ఎప్లికేషను రాసుకొచ్చావా?"

"మనం ముందు మాట్లాడాక రాద్దామని!"

బదరి నక్కడే కూచోపెట్టి ఇద్దరం కలిసి బాంకు కెళ్లాం. అప్పుడు మా యూనిట్‌కి వున్న ఫీల్డాఫీసరు కొత్తగా రిక్రూటయిన కుర్రాడు. మహా అసాధ్యుడు. చేరిన ఏడాదికే అన్ని బాంకు సూత్రాలు వల్లెవేసి తాతకి దగ్గులు నేర్పే స్థాయికెదిగి పోయాడు. మన చేతిలో డ్రాఫ్టే వుందో లేపోతే ఎక్స్‌ప్రెస్ విత్‌డ్రాయలుకి రిక్వెస్టు లెటరుందో ఎలా కనిపెడతాడో మరి. డ్రాఫ్టుతో వెడితే వెంటనే నవ్వుతూ పలకరిస్తాడు. "నమస్కారం మేడమ్! ఆర్డర్ పొజిషనెలా వుంది? ఈ సంవత్సరం పెద్ద ప్రోబ్లముండదు లెండి." అని చక్కగా కబుర్లు చెప్తాడు. అదే నాలుగు రోజులయ్యాక ఏ కరెంటు బిల్లో కట్టాలి పది వేలు ఇవ్వండి మహాప్రభో అని భూత భవిష్యత్ వర్తమాన కాలాల వివరాలన్నీ రాసుకుని అర్జీతో వెళ్లి ఇంత లావు మనిషిని ఎదురుగా కూచుంటే పావుగంటయినా తలెత్తడు. ఏవిటో బ్రహ్మరాత రాసుకుంటూ, పక్క ట్రేలలోంచి ఏవేవో కాయితాలు తీస్తు వెనకాతల బీరువాలో ఫైల్సన్నీ కెలుకుతూ భయంకరమైన వేషాలే స్తాడు. నామీద కొండంత ఆశపెట్టుకు వచ్చిందీ పిల్ల. పరువు తీయకుండా వుంటే చాలని లోప ల్లోపల ఆదిత్య హృదయం చదువుకుంటున్నా. చివరికి వచ్చి కూచున్నాడు.

"ఈ అమ్మాయి వాళ్లు మాకు చాలా కావల్సిన వాళ్లు. పేరు ఆనంది. ఒక సంవత్సరం నించి చిన్నగా మసాలా పొడర్స్, స్నాక్స్ చేసి 'జ్యోతి కిచెన్' అని బ్రాండ్‌నేంతో అన్ని స్టోర్స్‌కి, రెస్టారెంట్స్‌కి సప్లయ్ చేస్తుంది. ఆ లైను తనకి బాగా నచ్చింది. తేలికగా మానేజ్ చేయ గల్గుతోంది. అందుకని అంతా పనివాళ్లతో కాకుండా కొంత ఎక్విప్‌మెంట్ కొంటే టర్నోవరు పెరుగుతుందని లోను కోసం ప్రయత్నం. మన బాంకేమన్నా సహాయం చేస్తుందేమో"

"ప్రస్తుతం మీరు నెలకి ఎంత అమ్మకాలు చేస్తున్నారు?"

"పది పన్నెండు వేలు మధ్యన"

"కొత్త ఎక్విప్‌మెంటు కొంటే ఎంతవుతుందను కుంటున్నారు?"

"ముప్పయి వేల దాకా చేయవచ్చునను కుంటున్నాం"

"మీకెంత అవసరం పడుతుందో?"

"ఒక ఇరవైవేలు చాలు. ఇప్పటికే నా దగ్గిర కొన్ని వున్నాయి."

"ప్రెమిసెస్ మీ స్వంతమా? ఎక్కడుందది మీ వర్క్ ప్లేసు?"

"కాదండి. నల్లకుంటలో ఒక కారుషెడ్ మా వాళ్లది అద్దెకు తీసుకుని చేస్తున్నాం"

"చెప్పరేం మరి. నల్లకుంటయితే ఇక్కడ లోనివ్వడం కుదరదు. మీరక్కడ బ్రాంచికే వెళ్లాలి."

"నల్లకుంటలో ఒక బాంకుకెళ్లామండి. కానీ ఇంత చిన్న మొత్తాలివ్వమన్నారండి"

"మా బాంకికెళ్లారా?"

"మీ బ్రాంచక్కడ లేదు కదా!"

"విద్యానగర్లో వుంది కదా. అక్కడికెళ్ళి

ప్రయత్నం చెయ్యండి."

"పోనీ మీరా బ్రాంచి మానేజరు గారికి ఫోన్ చేసి చెప్పకూడదూ. మేం ఇద్దరం వెళ్లి కలుస్తాం"

"ఆయన ఎవరు చెప్పినా వినరు. చాలా రూల్స్ ప్రకారం పోయేమనిషి"

"అంటే ఈవిడకి లోనిచ్చేందుకు రూల్సొప్ప కోవా? మేమేదో మిమ్మల్నందర్నీ మాయచేసి డబ్బులెత్తుకు పోడానికి వచ్చినట్లనుకుంటే ఎలా? మరి స్వయం వుపాధితో జీవించే మహి ళలకి మీరు చెయ్యిస్తున్నట్లు సారీ చెయ్యం దిస్తున్నట్లు అన్ని గోడల మీద రాసుకోడం ఎందుకు?"

"అమ్మో బేసిక్సులోకి వెళ్లిపోకండి. అన్ని నిబంధనలు ఆవిడ పాటించగలిగితే బహుశా ఆయన వప్పుకోవచ్చు. ఫోన్ చేసి మీరు రేపొస్తారని చెప్తాను"

ఇద్దరం కలిసి మర్నాడు విద్యానగర్ బ్రాంచి కెళ్లాం. అది మా బ్రాంచ్‌తో పోలిస్తే చాలా చిన్నది. అంటే అదృష్టం బాగుండి మా ఫీల్డాఫీసరు గారికి ట్రాన్స్‌ఫరయితే అక్కడ మానేజరయిపోవచ్చు. మేం వెళ్ళి కార్డు అక్కడ ప్యూన్ చేతిలో పెట్టి బెంచీల మీద కూచున్నాం. మానేజరనబడే ఆ పెద్ద మనిషి కాసేపు కాషియరు వెనకాల, కాసేపు ఎకౌం టెంటు వెనకాల కాసేపు లెడ్జరు క్లర్కుల వెనకాల నిలబడి మధ్య మధ్యలో రూఫ్ కేసి చూస్తు ఏదో ఆలోచించుకుంటూ తిరుగుతు న్నారు. అప్పుడపుడు కాబిన్లో కూచుని కార్డు చూసి పక్కన పడేసి మళ్లీ రౌండ్లేస్తున్నారు. చివరికి ఇంక ఇలా లాభం లేదని దారికాశాం. 'సార్! మీరు చాలా బిజీగా వున్నట్లున్నారు అయినా ఒక్క ఐదు నిమిషాలు మీ కాబిన్లో కూచుంటే మేం మాట్లాడి వెళ్లిపోతాం."

సరే పదండని కాబిన్లోకి దారి తీసారు.

"రామ్మోహన్ గారు ఫోన్ చేస్తానన్నారు!"

"నిన్న మాట్లాడారు. మీ గురించే నను కుంటా. చాలా పాత ఎకౌంటటగా. మంచి యూనిట్టని అన్నారు" వెంటనే వుత్సాహంగా అన్నీ ఏకరువు పెట్టాం, అన్నీ శ్రద్ధగా విన్నారు.

"పాతిక వేలంటే ఫరవాలేదు. నా పరిధి లోకే వస్తుంది. మీరు అప్లికేషను ఫిలప్ చేసి తీసుకురండి. నలుగురయిదుగురు షావుల యజమానుల లెటర్సు కూడా తెండి. అన్నట్లు మీ ఇంటిగలవాళ్ల దగ్గిర్నించి ఒక లెటరు కావాలి మీకిలా అద్దెకిచ్చినట్లు"

వస్తుండగా అడిగా 'నే పూర్తి చేసెయ్యనా అప్లికేషనూ' అని. తననలే చాలా సంతోషంలో వుంది.

"మీ కెందుకూ శ్రమ! సాయంత్రం మా బావ గారింటికెళ్లి పూర్తి చేయిస్తా. మీరు మళ్ళీ ఇంత దూరం రావద్దు. నేనే రెండ్రోజుల్లో సబ్మిట్ చేస్తా. వంట వాళ్లిప్పటికే వెళ్లిపోడానికి రెడీగా వుంటారు వస్తా" అని చెప్పి వెళ్లి పోయింది. నాలుగు రోజులు గడిచాయి. ఇంకా ఈ పిల్ల దగ్గర్నించి ఫోన్ లేదేనిటా అని అనుకుంటుండగా తనే చేసింది.

" మా ఇల్లుగలవాళ్ళు లెటరిమ్మంటే షెడ్డు ఖాళీ చేసెయ్యమంటున్నారు. ఇలా అద్దెకిచ్చిన ట్లుత్తరం ఇస్తే వాళ్లకి టాక్సు పడుతుందిటా!"

"ఇంతకీ మీ ఇంటి వాళ్ల పేరేమిటి?"

"మాకు దూరపు బంధువులే. ఆయన మా నాన్నగారి మీద అభిమానం కొద్దీ మాకీ షెడ్డు ఇచ్చి వాడుకోనిస్తున్నారు. మామూలుగా ఇక్కడెవరు వంటలవీ అంటే అసలద్దెకివ్వరు!"

"అయితే ఓ పని చెయ్యి. నువ్వు వాళ్ల బంధువులమ్మాయివనీ, నీకు సాయం చేసే వుద్దేశంతో నిన్ను ఆ షెడ్ వాడుకోనిస్తున్నా మనీ వ్రాసిమ్మను."

"అమ్మయ్యా! మంచి వుపాయమే చెప్పారు. అదే అడుగుతా"

అయినా మళ్లీ వారం వరకు అజ పజా లేదు. తీరా కనుక్కుంటే వుత్తరాలిచ్చేందుకు షావుల వాళ్ళు తిప్పుతున్నారనీ రెండ్రోజుల్లో అప్లికేషను పూర్తి చేసి ఇస్తాననీ చెప్పింది. అనగా అనగా ఓ శుభ ముహూర్తాన అప్లికేషను పట్టికెళ్లి ఇవ్వడం, మానేజరు గారు ఇంకో ఆఫీసరు గారి కప్పచెప్పి ఇంక అన్ని విషయాలు ఆయనే చూసుకుంటాడని ఈవిడకి చెప్పడం జరిగాయి.


ఇంకొన్నాళ్లకి తెలిసిన విషయం ఏమిటయ్యా అంటే ఆ అప్పచెప్పబడిన ఆఫీసరు గారి తల్లిగారు పోయినందు వలన ఆయన నెల్లాళ్లూ సెలవు పెట్టారని. ఆనంది వెళ్లి మానేజరుగార్ని కలిస్తే ఇంకన్నీ ఆయనే చూసుకుంటాడు. నన్ను కలిసి టైం వేస్టు చేసుకోవొద్దు. ఆయన లీవు నుంచి వచ్చేవరకు వెయిట్ చేయండి అన్నారుట.

టెలిఫోన్ వాళ్లలాగా మూడు భాషల్లోనూ యు ఆర్ ఇన్ క్యూ ప్లీజ్ వెయిట్, ఆప్ ఖతా ల్‌మే హై కృపయా ప్రతీక్షా కీజియే, మీరు క్యూలో వున్నారు దయచేసి వేచి యుండండి. ఓ అరగంట వినగా వినగా లైను కట్టయినట్లు నెల్లాళ్లు వేచి యున్నాక ఆ ఆఫీసరు గార్కి రిక్వెస్టు మీద ట్రాన్స్‌ఫరయిందిట. మళ్ళీ కొత్త ఆఫీసరు గారొచ్చి అన్నీ సర్దుకుని జనాల్ని పలకరించడం మొదలెట్టేసరికి ఇంకో నెల. అప్పుడాయన అంతా చదివి 'అయ్యోకొలేటరల్



## రవీనా నైపుణ్యం

ఇన్నాళ్లూ వాళ్ల పేరూ వీళ్ల పేరూ చెప్పుకుని అవకాశాలు తెచ్చుకున్న రెచ్చగొట్టే చూపులు, కసెక్కించే అందాలు ఉన్న రవీనా టాండన్ తాజాగా తనంత తానుగానే ఛాన్సులు సంపా దిస్తోంది. ఎవరైనా కొత్త సినిమా మొదలు పెడుతున్నారని తెలియగానే హాజరైపోయి ఎలా గోలా తన నైపుణ్యాన్ని చూపించి అడ్వాన్స్ లాగేస్తోంది. మనోజ్ బాజ్‌పాయ్ హీరోగా ఒక చిత్రంలోనూ, రాకేష్ మెహ్రా తీస్తున్న మరో చిత్రంలోనూ ఇలానే బుక్కయ్యిందట.





## సల్మాన్‌ని వద్దన్న కాజోల్

'ప్యార్ కియాతో డర్ నా క్యా' లాంటి సూపర్ డూపర్ హిట్ సినిమాని అందించిన సల్మాన్‌ఖాన్ కాజోల్‌ల జంట కోసం చాలా మంది నిర్మాతలు అడుగుతుంటే కాజోల్ మాత్రం ఇక సల్మాన్‌తో కలిసి చేసే ప్రసక్తి లేదని ఖచ్చితంగా తేల్చి చెప్పింది. అయితే వీళ్లిద్దరూ మొదటిసారి కలిసి చేయడానికి కారణం సల్మాన్ తమ్ముడు సొహైయిల్ ఖాన్‌లట. షూటింగ్‌లో సల్మాన్‌ఖాన్ మాత్రం ఏదో వంకతో అక్కడా ఇక్కడా చేతులు వేస్తూ వుండడంతో కోపం వచ్చి కాజోల్ ఈ నిర్ణయం తీసుకుందట.

లేకుండా అప్లికేషనేవిటండీ (కట్నం లేని పెళ్లి లాగా). ఏదో ఒకటి పెట్టాలి మరి' అని కాయితాలు పక్కన పెట్టారట అప్పుడుతను.

"మాదగ్గిరేముందండి. పాతిక వేల లోపు లోనుకి కొలేటరల్ అడగరని మా మేడం చెప్పారు".


"మేడం కాదు కదండీ డబ్బిచ్చేది? అయినా కొలేటరల్ అఖ్ఖర్లేదంటే ఇంకా ఎక్కువడిగే వారా? మీ వాళ్లనెవర్నయినా కనుక్కోండి" అని చికాకుగా మాట్లాడారని కళ్ల నీళ్ల పర్యంతం అవుతూ చెప్పింది. చివరికి వాళ్లింట్లో అందరిన్నీ వెతగ్గా వెతగ్గా వాళ్లన్నయ్య ఎప్పుడో రుద్రారంలో ఒక కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో 200 గజాల స్థలం కొన్నట్లుగా బయటపడింది. 'పాపం వెంటనే అనంతకృష్ణ ఆ ప్లాటు కాయితాలు దాన్ని ప్లెడ్జి పెట్టే ఎఫిడవిట్టూ వగైరాలన్నీ వెంటనే పంపాడు. నేనసలు చెప్పనే చెప్పాను. ఇలా అన్నయ్య ప్లాటుందని వాళ్లకి చెప్పకమ్మా అని. కానీ ఓసారి కలిసినపుడు బదరి అన్నాడుట అన్నయ్య ప్లాటుంది కదా అని. అప్పట్నించి ఆఫీసరు గారు అన్నీ వదిలేసి ప్లాటు గురించే మాట్లాడేవారుట.

నాకు ఆనంది దగ్గిర నించి వచ్చే ఫోన్‌కాల్సు వారానికొకటి నుంచి, పదిహేను రోజులకొకటి, ఇరవై రోజులకొకటి, నెలకోటి వచ్చి వచ్చి పూర్తిగా ఆగిపోయాయి. చివ్వరిసారి చేసినపుడు 'ఇక్కడ పనవట్లేదండీ. నేనెంతో కష్టపడి స్థలం కాయితాలు, 13 సంవత్సరాల ఇ.సి, లే అవుటు ప్లాను, పంచాయితీ వుత్తరం ఓ దాని తర్వాత ఓటి వాళ్లడిగినవన్నీ ఇచ్చాక ప్రోపర్టీ సిటీ లిమిట్సులో లేదు కాబట్టి ఇవ్వడం కుదరదంటున్నారు. నేనిలా తిరుగుతూ వుండడంతో అమ్మని కాసేపు చూడమనడంతో ఆవిడకి ఆయాసం ఎక్కువయిపోయింది. సరుకు చాలా పల్చాములయిపోయింది. రెండు నెలల్నించీ టర్నోవరు తగ్గిపోయింది. ఇంకనే తిరగలేను. ఈసారి మీకు బాగా తెలిసిన ఆఫీసర్లొస్తే మళ్లీ ప్రయత్నం చేద్దాం. మీకు చాలా శ్రమిచ్చాను క్షమించండి" అని చెప్పింది.

నాకయితే తలకొట్టేసినట్లయింది. ఇన్నేళ్లనించీ అదే బాంకులో వ్యాపారం చేస్తున్నాం. ఎంతెంత వడ్డీలు కట్టి వుంటామో! ఆడవాళ్లకది చేస్తాం ఇది చేస్తాం అని వూరు పట్టని కోతలు కోస్తాం. తీరా క్రియలోకొచ్చేసరికి అన్ని

## షారూఖ్‌ఖాన్ ఆశ

కోకోకోలా యాడ్స్ పుణ్యాన బాలీవుడ్ హీరోలు అమీర్‌ఖాన్, షారుఖ్‌ఖాన్ వగైరాలైతే బాగానే సంపాదించుకుంటున్నారు కదా! అయినా ఆశ చావని షారుఖ్‌ఖాన్ యాష్‌చోప్రా తీయబోయే తర్వాత సినిమాకి ఒప్పుకోవాలంటే హిందీ సినిమాలకి డిమాండ్ బాగా వున్న గల్ఫ్ దేశాల హక్కులు అడిగాడట.



అర్హతలూ వున్న ఒక మహిళకు ఏ సాయం చెయ్యలేకపోయాం. అప్రియ సంఘటనలూ, అవమానాలూ, వైఫల్యాలూ మర్చిపోగల్గడం నాకు భగవంతుడిచ్చిన పెద్ద వరం. కొన్నాళ్లకి ఆ విషయం పూర్తిగా మర్చిపోయాను. చూస్తుండగానే మళ్లీ దీపావళి వచ్చేసింది.

ఆవేళ పొద్దున్నే ఆనంది అనంతకృష్ణ వచ్చారు చేతిలో పాకెట్లతో.

'రండి! రండి! ఏం ఆనందీ! ఎలాగూ పని చేసి పెట్టలేక పోయానని మాట్లాడ్డం మానేశావా?'

"ఛ మీరలా అంటే నాకు చాలా కష్టమేస్తుంది. మీరెంత ప్రయత్నం చేసారో నాకు తెలియదా?"

"పోన్లే మీరూ ఇంకోలా అనుకోకపోతే నాకంతే చాలు. ఏం అనంత్ ఎప్పుడొచ్చారు? ఈసారి ఎవరిది పెళ్లి?"

"పెళ్లి కాదు గానీ ఇంకా మంచి న్యూసే. మనం అప్పుడు లోను తీసుకోకపోడమే మంచిదయింది. ఆ మధ్య లకిడీకాపూల్లో ఏదో ఒక ఉడిపి హోటలు మూసేస్తూ కొన్ని అమ్మకానికి పెట్టారు. అందర్లాగా దీనిక్కూడా ఒక జత గాజులు, ఒక గొలుసు చేయించా కదా! అవమ్మేస్తే తొమ్మిది వేలొచ్చాయి. నా పి.ఎఫ్. లోను పెట్టి పదివేలు తీసుకుని అక్కడ మనకి కావలసిన వన్నీ చవకలో కొన్నాం. ఇప్పుడు నెలకి నలభై ఏభై వేలు టర్నోవరవుతోంది. అదీ బదరీ కలిసి కూకట్‌పల్లి హౌసింగ్ కాలనీలో సింగిల్ రూం ఇల్లు వంద గజాల్లో వున్నది సెకండ్ సేల్ వస్తే కొన్నారు. నెనక షెడ్డేసుకుంటే ఇంక మన్ని అడిగే వాళ్లుండరు. శనివారం గృహప్రవేశం. దీపారాధన. కార్డులేం వెయ్యటల్లేదు. మీ ఇద్దరూ వచ్చి భోజనం చేసి పిల్లల్ని ఆశీర్వదించి..."

"ఆగాగు భోజనానికేం లక్షణంగా చేస్తాం. కానీ మా ఆశీర్వచనానికంత బలం వుంటుందనుకోను. వెనకటికెవడో నాలాటి వాడే నే వెడితే వనవదు గానీ చీటీ పంపిస్తానన్నాడుట–"

మీరు మాత్రం మారరంటూ ఆ పిల్ల ఆ పాకెట్లు విప్పి ప్లేట్లో పోసి మా ముందు పెట్టింది. "మొత్తానికి మట్టి గుర్రాన్ని నమ్మి ఏట్లోకి దిగకుండా మీరే అన్నీ చక్కబెట్టుకున్నారు." అంటూ నోట్లో బూందీ పోసుకున్నా.